ప్రజాశక్తి

ఆదివారం 3 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వచ్చే సీజన్‌కు వెలిగొండ నీళ్లు..

- 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- మండుటెండలో ముఖాముఖితో అల్లాడిన రైతులు, నేతలు

రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. వెలిగొండకు తానే శంకుస్థాపన చేశానని, తానే దాన్ని పూర్తి చేస్తానని చెప్పారు. వచ్చే సీజన్‌కు మొదటి దశ పూర్తి చేసి.. నీళ్లిస్తామని చెప్పారు.

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, దర్శి

వచ్చే సీజన్‌కు వెలిగొండ మొదటి దశ పూర్తి చేసి కృష్ణా జలాలను రైతులకు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. దర్శి సమీపంలోని వీరాయపాలెం పొలాల్లో శనివారం ఏర్పాటుచేసిన ఇదొక్కటే జిల్లాకు సంబంధించిన అంశం. మిగతా అంశాలు ఏమీ చంద్రబాబు పర్యటనలో ప్రస్తావనకు రాలేదు. అన్నదాత సుఖీభవ అమలు కోసం ఇక్కడ నుంచే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ప్రధాని మోడీ కూడా పిఎం కిసాన్ పథకం కింద రూ.2 వేలు జమ చేసే కార్యక్రమం కూడా దీనికి అనుసంధానం చేశారు. గంట సేపు ఆయన వీడియో వీక్షిస్తూ.. ప్రసంగం విన్నాక సిఎం చంద్రబాబు రైతులతో ముఖాముఖి కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సారి వినూత్నంగా వ్యూహకర్తలు ముఖాముఖి కార్యక్రమాన్ని పొలాల్లో ఏర్పాటు చేశారు. ఎటువంటి టెంట్లు కూడా వేయలేదు. చెట్లు కూడా లేవు. ఉదయం 9 గంటలకే ఎంపిక చేసిన రైతులను లోపలకు పంపి మంచాలపై కూర్చోబెట్టారు. వీరిలో మహిళలు కూడా ఉన్నారు. ఎండదెబ్బకు అల్లాడిపోయారు. సిఎం చంద్రబాబు 11.30 నిమిషాలకు వచ్చారు. అప్పుడే ప్రధాని మోడీ ప్రసంగం ప్రారంభమైంది. గంటసేపు ఆయన ప్రసంగించారు. తర్వాత ఇక్కడ కార్యక్రమం మొదలైంది. రైతులతో పాటు సిఎం చంద్రబాబు, మంత్రులు, అధికారులు అందరూ ఎండలోనే ఉన్నారు. అప్పటికే ఐదారుగురు మహిళలు సొమ్మసిల్లారు. వారిని అంబులెన్సుల్లో దర్శికి తరలించారు. నీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేసినా ఎండతీవ్రతకు ఉక్కిరిబిక్కిరయ్యారు. సిఎం చంద్రబాబు కూడా ఎండదెబ్బకు బిత్తరపోయారు.

సిఎం చంద్రబాబుకు మంత్రులు, ఎంపీతో పాటు దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి దంపతులు హెలీ ప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక నియోజకవర్గాల్లోనే చేయాలని ఆదేశాలు రావడంతో సిఎం చంద్రబాబు పర్యటనకు జిల్లా ఎమ్మెల్యేలు ఎవరూ రాలేదు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా వీరాంజనేయస్వామి ఇద్దరూ లేరు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, బిఎన్ విజయ్‌కుమార్ ఆఖరు నిమిషంలో వచ్చి సిఎం చంద్రబాబుకు కనిపించారు. ఎండలో పొలాల్లోనే వినూత్నంగా ఉంటుందని కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనుకున్నదొకటైతే జరిగిందొకటన్నట్లుగా ఉంది. ఇలా ఎండలో అందరూ ఇబ్బంది పడటంపై మంత్రుల్లోనూ చర్చగా మారింది. వ్యూహకర్తలపై మండిపడ్డారు. కార్యక్రమం ఇలా ఎలా ప్లాన్ చేశారంటూ నేతలందరూ గుసగుసలాడుకోవడం కనిపించింది.

సిఎం చంద్రబాబు వెంట కలెక్టర్ తమీమ్అన్సారియా, ఎంపీ మాగుంట, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

ఫ్యాప్టో ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించకుంటే..

కూటమి ప్రభుత్వానికీ అదే గతి

- ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసేలా ప్రభుత్వ విధానాలు
- మంత్రి లోకేష్ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు..
- ఫ్యాప్టో ధర్నాలో పలువురు నేతలు
- తొలిసారి ఎంఇఒ అసోసియేషన్ సంఘీభావం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని ఫ్యాప్టో నాయకులు హెచ్చరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో చైర్మన్ కె.ఎర్రయ్య అధ్యక్షతన ప్రకాశం భవన్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఎంఇఒల రాష్ట్ర సంఘం నేతలు ధర్నాలో పాల్గొని తొలిసారిగా సంపూర్ణ మద్దతు ప్రకటించడం విశేషం. తొలుత ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్ఎండి.రఫీ ధర్నాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కిషోర్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పాఠాలు చెప్పడం మాని.. వారికి పెట్టిన తిండి లెక్కలు తేల్చడానికి సమయం వెచ్చించాల్సి రావడం విచారకరమన్నారు. ఎంఇఒ, హెచ్ఎం, డిప్యూటీ డిఇఒ ప్రమోషన్ల ప్రక్రియలో కామన్ సర్వీస్ రూల్స్ అమలుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసేలా ఉండటం విచారకరమన్నారు. ఉపాధ్యాయులను గిన్నిస్‌బుక్ రికార్డు కోసం యోగాంధ్ర, మెగా పిటిఎం వంటి ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు అమలు చేసే వారిగా మార్చడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 మంది విద్యార్థులు ఉన్న ప్రత్యేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు కాపలాదారుగా చేయాల్సి రావడం విద్యావ్యవస్థకే తీరని అవమానకరమని పేర్కొన్నారు. బోధనా వ్యవస్థకు ఆటంకం కలిగిస్తున్న యాప్‌లను పూర్తిగా రద్దు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలని ▶ 3లో

మాట్లాడుతున్న రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు

గంటల వ్యవధిలోనే..

కిడ్నాప్ కథ సుఖాంతం

3లో ▲

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

సినిమా సెట్టింగ్‌లా అన్నదాత సుఖీసభ సభ

వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

8లో ▲

అనాథల పట్ల సేవా దృక్పథం ఉండాలి

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మేనేజర్ దమ్ము చెన్నయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

అనాథల పట్ల సేవా దృక్పథం ప్రతి ఒక్కరికీ ఉండాలని ఎల్ఐసి మార్కాపురం బ్రాంచి మేనేజర్ దమ్ము చెన్నయ్య అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సాధారణ సమావేశం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో శనివారం జరిగింది. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థాని క కంభం రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి వద్ద పేదలకు అన్నదానంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు పివి సుందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు జి మంజుల, యజ్ఞన్, స్థానిక ఎల్ఐసి బ్రాంచి అధ్యక్షులు వై నాగేశ్వరరావు, బ్రాంచి కార్యదర్శి టి పెద్దిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్‌విఎస్ రామిరెడ్డి, ఆఫీసర్స్ యూనియన్ నాయకులు డి శ్రీనివాసరెడ్డి, లియాఫి నాయకులు రఘురామ్, పి బాలనర్సయ్య, సిఐటియు నాయకులు పి రూబెన్, ఎల్ఐసి బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

NOTICE
UNDER ORDER 21 RULE 22 ofCPC

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 33/2025
in
OS No. 167/2022

Between:-
వూటుకూరి లక్ష్మీనారాయణ ....DHR
మరియు
ముప్పల సుబ్రమణ్యం ....JDR

To
ముప్పల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EP ని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.13-08-2025 న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున పిటిషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 13-08-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయ వాదులు, పర్చూరు

NOTICE
UNDER ORDER 21 RULE 66 CPC

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 67 /2024
in
OS No. 162/2022

Between:-
కొల్లా భాస్కరరావు ...DHR
మరియు
ముప్పల సుబ్రమణ్యం ....JDR

To
ముప్పల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 20-08-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది . లేనియెడల మీ పరోక్షమున పిటిషన్ విచారించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 20-08-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయ వాదులు, పర్చూరు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No:211/2023

దారం శివయ్య ......వాది
V/s
దారం చిన్న బ్రహ్మయ్య మరికొందరు... ప్రతివాదలు

To
1.మన్నేపల్లి కోటేశ్వరమ్మ W/o బ్రహ్మయ్య
R/o నాగరాజుపల్లి గ్రామం,
మార్టూరు మండలం,బాపట్ల జిల్లా.

పైనంబరు దావా తాలుకా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది:04-08-2025న ఉదయం 10.30 నిమిషాల నుండి సాయంత్రం 5గంటల లోపు పై కోర్టువారిఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 73/2020

Between :
కొనకంచి అంజయ్య @ ఆంజనేయులు ఇతరులు ..... వాదులు
Vs
కొనకంచి కోటేశ్వరరావు వగైరాలు..... ప్రతివాదులు

To
1.బొగ్గవరపు శ్రీనివాసకుమారి W/o రోశయ్య
(2వ ప్రతివాది)
2.అన్నా ప్రగడ శివకుమారి W/o హనుమంతరావు
(3వ ప్రతివాది)
3.బొగ్గవరపు కోటేశ్వరమ్మ D/o లేటు నాయుడమ్మ
(6వ ప్రతివాది)
4.బొగ్గవరపు అన్నపూర్ణమ్మ D/o లేటు నాయుడమ్మ
(7వ ప్రతివాది)
5.కాకోలు వెంకటేశ్వర్లు S/o కోటేశ్వరరావు
(8వ ప్రతివాది)
ప్రతివాదులు 2,3,6 to 8 R/oమార్టూరు గ్రామం, మరియు పోస్ట్, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా
అద్దంకి (డి.ఎం.సి)

పై నెంబరు దావాను వాది దావా పరిహారముల పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. దావాలో 2,3,6 to 8 ప్రతి వాదులైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు I.A.No1107/2020 నంబరున ఆర్డర్ 22 రూల్ 3 సి పి సి ప్రకారం చనిపోయిన ఒకటవ వాదికి భార్య అయిన కొనకంచి అంజమ్మను 2 to 4 వాదులతో పాటు వారసురాలిగా ఈ పిటిషనులో 5 వ పిటిషనర్ గా చూపబడిన ఆమెను దావాలో 5 వ సప్లమెంటల్ వాదిగా చేర్చమని కోరుచూ దాఖలు చేసిన ఈ పిటిషనులో R2, R3, 6 to 8 గా చూపబడిన మీకు ఈవిషయమై కూడా ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమనులు మరియు పై నెంబరు పిటిషను లో 2,3,6 to 8 రెస్పాండెంట్లుగా చూపబడిన 2,3,6 to 8 ప్రతి వాదులైన మీకు సదరు పిటిషను నందు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 04-08-2025వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో//

అద్దంకి
తేది:01-08-2025

ఇట్లు
డి.హయగ్రీవాచారి
అడ్వకేట్, అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ నెం **98858 74645**

NOTICE
UNDER ORDER 21 RULE 22 ofCPC

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 32/2025
in
OS No.166/2022

Between:-
వూటుకూరి లక్ష్మీనారాయణ ....DHR
మరియు
ముప్పల సుబ్రమణ్యం ....JDR

To
ముప్పల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పైనంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.13-08-2025న ఉదయం 10.30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది లేనియెడల మీ పరోక్షమున పిటిషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 13-08-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయ వాదులు, పర్చూరు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No:28/2022
in
O.S. No:137/2021.

ఆళ్ల సుజాత ... డి.హెచ్.ఆర్/ వాది
వర్సెస్
ఆళ్ల వెంకటరెడ్డి ... జె.డి.ఆర్/ప్రతివాది.

వేలం యిస్తిహారు ఈ నెంబరు జెడిఆర్ తాలూకు ఈ క్రింద వివరించబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే:18-08-2025 ఉదయం గం.10-30ని. లకు పైవారికోర్టు ఎదుట వేలం జరుగును. కావున పాటా దారులు వచ్చి పాడుకొని వలయును.

వేలం షెడ్యూలు

ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్టిక్టు - పొదిలి సబ్ డిస్టిక్టు - మర్రిపూడి మండలం - గుండ్ల సముద్రంగ్రామం మరియు గుండ్ల సముద్రం గ్రామపంచాయతీ - సర్వే నెంబర్ 74-డోర్ నెంబర్. 1-120 -అసెస్ మెంట్ నెం. 87- ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు మరియు ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు: ఆళ్ల వెంకటేశ్వర్లు ఖాళీ స్థలం.
దక్షిణం : రోడ్డు.
పడమర: జాయింట్ గోడ ఈ ఇంటికి మరియు వాకా అనసూయ ఇంటికి.
ఉత్తరం: ఆళ్ళ సుబ్బారెడ్డి ఇల్లు.

ఈ హద్దులలోని ఖాళీ స్థలం తూర్పు- పడమర: 12 అడుగులు. ఉత్తరం - దక్షిణం: 49 అడుగులు లేక 65.33 చదరపు గజముల ఖాళీ స్థలము మరియు ఈహద్దులలోని ఇల్లు తూర్పు- పడమర:12 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 49 అడుగులు 588 చదరపు గజములు ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు మరియు ఇందులోని తలుపులు, కిటికీలు మరియు పైకప్పు మరియు సర్వహక్కులు.

వేలం తేదీ:18-08-2025
తదుపరి విచారణ తేదీ:04-09-2025
డి.హెచ్.ఆర్ విలువ రూ. 4,00,000/-
అమీనా విలువ రూ. 5,00,000/-
సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ విలువ రూ.9,06,172/-

పొదిలి
తేది:02-08-2025

ఇట్లు
ఎం.వి. రమణకిషోరు.
బి.కామ్.ఎల్. ఎల్.బి.
అడ్వకేట్ మరియు నోటరీ,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:**9948139224.**

కోర్టు వారి నోటీసులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి

I.A.No :2341/2024
I.A. No :266/2016
O.S. No: 51/2016

పాలం జయసింహా రెడ్డి ..పిటీషనరు /వాది
మరియు
బిరుదుల సువార్త (డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To

9 రెస్పాండెంట్:
బిరుదుల యోహాన్, తండ్రి బ్రహ్మయ్య, నివాసం - వల్లపల్లి గ్రామము, హాంలేట్ ఆఫ్ పెద్ద జంగాలపల్లి, బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా.

10వ రెస్పాండెంట్:
మంద ప్రమీల, భర్త బెంజిమన్, నివాసం-వల్లపల్లి గ్రామము, హాంలేట్ ఆఫ్ పెద్ద జంగాలపల్లి, బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా

రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపై పిటీషనరు/వాది, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వార్తి కోర్టులో O.S.No. 51/2016 దావాలో I.A.No: 2341/2024 లో I. A. No:266/2016, పిటీషనులో1వ రెస్పాండెంట్/ ప్రతివాది మరణించినందున వారి వారసులుగ మిమ్మల్ని 9 మరియు 10వ రెస్పాండెంట్లుగా చేర్చి కోర్టు వారి ఆదేశముల ప్రకారము మీకు అనేక పర్యాయములునోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున, కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది :20-08- 2025 న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకొన వలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయదమైనది.

వాయిదా తేది : 20-08-2025

అద్దంకి
తేది: 03-08-2025

ఇట్లు
నాదెండ్ల దశరథరామయ్య
పిటీషనరు తరుపు అడ్వకేట్,
సెల్ నెం : **9701488099**

కోర్టు వారి నోటీసులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి

I.A.No: 2340/2024
IN
O.S.No:51/2016

పాలం జయసింహారెడ్డి ...పిటీషనరు/ వాది
మరియు
బిరుదుల సువార్త (డైడ్) మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To

8వ రెస్పాండెంట్:
బిరుదుల సముయేలు, తండ్రి బ్రహ్మయ్య,
నివాసం -వల్లపల్లి గ్రామము, హాంలేట్ ఆఫ్
పెద్దజంగాలపల్లి, బల్లికురవ మండలము,
బాపట్ల జిల్లా

9వ రెస్పాండెంట్:
బిరుదుల యోహాన్, తండ్రి బ్రహ్మయ్య,
నివాసం -వల్లపల్లి గ్రామము, హాంలేట్ ఆఫ్
పెద్ద జంగాలపల్లి, బల్లికురవ మండలము,
బాపట్ల జిల్లా.

10వ రెస్పాండెంట్:
మంద ప్రమీల, భర్త బెంజిమన్,
నివాసం వల్లపల్లి గ్రామము, హాంలేట్ ఆఫ్
పెద్ద జంగాలపల్లి, బల్లికురవ మండలము,
బాపట్ల జిల్లా

రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపై పిటీషనరు/వాది, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు లో O.S.No. 51/2016 దావా'లో I.A.No. 2340/2024, పిటీషనులో1వ రెస్పాండెంట్/ ప్రతివాది మరణించి నందున వారి వారసులుగా మిమ్మల్ని 8 నుండి 10వ రెస్పాండెంట్లు గా చేర్చి కోర్టు వారి ఆదేశముల ప్రకారము మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయు చున్నదున, కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారిచేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది:20-08-2025 న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపు న న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మా నించబడునని తెలియజేయదమైనది.

అద్దంకి
తేది :02-08-2025

ఇట్లు
నాదెండ్ల దశరథరామయ్య
పిటిషనర్ తరఫు అడ్వకేట్
సెల్ నెం : **97014 88099**

CHANGE OF SURNAME

I, BALAVENKATA PRASADA RAO (OLETI) (Old Name) Son of VOLETI VENKATA RAMAIAH resident of Flat No.110, Chandamama Apartment, Raghavendra Nagar, MARKAPUR Town, Prakasam Dist. A.P. hereby declare that i have changed my surname as

VOLETI BALA VENKATA PRASADA RAO
(New Name)
Henceforth, I will be known as
VOLETI BALA VENKATA PRASADA RAO

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 136/2025

బరిగె గణపతి .. వాది
వర్సస్
సారె రంగనాయకులు .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
సారె రంగనాయకులు తండ్రి రంగయ్య,
వయస్సు సుమారు 65 సం.లు, హిందూ,
రిటైర్డ్ ఆర్మీ, 5-12-118/219/2, షాజ్ నగర్,
బ్యాంకు వారి బజారు, గిద్దలూరు టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పైదావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:04-08-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక మందు సదరు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 31-07-2025

ఇట్లు
ఎన్.అహల్య,
ఎం.రంగసాయి రెడ్డి,
న్యాయవాదులు, గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపుల్ జడ్జి వారి కోర్టులో

GWOP No.15/2025

బిట్వీన్ :
గోనసాని రంగయ్య .... పిటీషనర్
వర్సెస్
నిల్ ....రెస్పాండెంట్

పై నంబరు కేసులో పిటీషనర్ తన మైనరు కుమారుడు గోనసాని వెంకటపూర్ణ చందు అను వారి పేరున గల పిటిషన్ షెడ్యూలు దాఖల ఆస్తిని మైనరు లాభాపేక్ష కోరుచు విక్రయించుటకు పై కోర్టు నందు పర్మిషన్ ఇప్పించవలసినదిగా పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ తేది.18-08-2025కు వాయిదా ఉన్నది. అందుపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట తేది:18-08-2025న ఉదయం 10.30ని.లకు స్వయముగా గాని లేదా ప్లీడర్ గారిద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపరచవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం డి.మార్కాపురం రీ.డి, కనిగిరి సబ్.డి, హనుమంతునిపాడు మండలం, ఉమ్మనపల్లి పంచాయితీ యేరియాలోని ఉమ్మనపల్లి గ్రామములో 1బి ఖాతానెం. 927 రు దాఖలా కోరుమెట్ట సర్వేనెం. 487/2 రు య 4.00 సెంట్లు లేక 1.62 హెక్టార్లు గల పూరానెంబరు మెట్టభూమికి హద్దులు
తూర్పు : దారి :
దక్షిణం : కూరాకు శివ భూమి
పడమర : కూరాకు శివ భూమి
ఉత్తరం : గోనసాని యల్లమ్మ గారి భూమి

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
సయింపు వెంకట మల్లిఖార్జునరావు
పేరాబత్తిన బ్రహ్మయ్య
ఏ.రవి కుమార్, టి.సుకన్యా దేవి
సయింపు ప్రదీప్ చంద్ర చౌదరి
న్యాయవాదులు, గోల్డెన్ టవర్స్ జిల్లా కోర్టు ఎదురు
ఒంగోలు,ప్రకాశం జిల్లా
సెల్:**9848240802**

ప్రజాశక్తి 3
ఆదివారం 3 ఆగస్టు 2025

దర్శి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విన్నపాలకు సీఎం సానుకూలత

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలం తూర్పువీరయపాలెం గ్రామానికి శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శి అభివృద్ధి కోసం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేసిన విన్నపాలకు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా గత టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభించిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ తిరిగి ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా దొనకొండ పారిశ్రామిక కారిడార్, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, వలసలను నివారించేందుకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా సాంకేతిక విద్య, పారిశ్రామిక అభివృద్ధి, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం, వెంకటాచలంపల్లి టు దొనకొండ డబుల్ రోడ్డు నిర్మాణం, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి తదితర పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి ఆయా పనులను ప్రారంభించాలని డాక్టర్ లక్ష్మీ చంద్రబాబును కోరారు. వీటన్నింటిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా తూర్పువీరయపాలెంలో అంతర్గత రోడ్లు, డ్రైన్లు పనులు చేపట్టాల్సిందిగా సీఎంను కోరగా వెంటనే కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పనులు చేపట్టాలని కోరారు. గ్రామంలో పేదలైన అర్హులకు దాదాపు 90 మందికి ఇళ్లపట్టాలను మంజూరు చేయాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టు వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

వెలుగొండ ప్రాజెక్టు దొనకొండ, కురిచేడు వంటి వెనుకబడిన ప్రాంతాలకు వరం అన్నారు. దర్శి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటానని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్లు సీఎం చంద్రబాబుకు కతజ్ఞతలు తెలిపారు.

దారం సుబ్బారావు, నాగవేణిలకు సీఎం అభినందనలు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హెలీప్యాడ్ వద్ద దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావులు, టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్తో కలిసి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దారం నాగవేణి, సుబ్బారావును ప్రత్యేకంగా అభినందించారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు..

సీఎం పర్యటనకు గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ ఏఆర్ దామోదర్ల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. వివిపి రూటు, ప్రజావేదిక వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ సాయంతో నిఘా పెట్టారు. డీఎస్పీలు లక్ష్మీనారాయణ, ఆర్.శ్రీనివాసరావు, నాగరాజు, ఏఎస్పీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిఐలు వై.రామారావు, హసన్, ఎస్సై ఎం.మురళి పాల్గొన్నారు.

గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు

సీఎం పర్యటనలో పాల్గొన్న దర్శి ప్రాంత కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతాంగానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రచ్చబండ, హెలిప్యాడ్, భోజన ఏర్పాట్లు తదితర పనులు సమర్థవంతంగా నిర్వహించిన పార్టీ క్యాడర్కు, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ శాఖలకు, ఆర్అండ్బి, పంచాయతీరాజ్, విద్యుత్, ఉద్యానవన, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య ఇంజనీరింగ్ అధికారులకు డాక్టర్ లక్ష్మీ ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ షాక్తో రైతు మృతి

ప్రజాశక్తి-పొదిలి

మృతి చెందిన చెన్నారెడ్డి

విద్యుత్ షాక్తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని అన్నవరం గ్రామంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు యర్రం రెడ్డి చెన్నారెడ్డి అలియాస్ ఎర్రం రెడ్డి చెన్నయ్య(55) తన పొలంలోని బోర్లో పైపులు దించే క్రమంలో ఒక ఇనుప పైపు పక్కకు ఒరిగిపోవడంతో పైన ఉన్న 33/11 కేవీ విద్యుత్తు తీగలు తగిలి ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో చెన్నారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. చెన్నారెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న సిద్ధయ్య

స్మార్ట్ మీటర్లతో ముప్పు

విజ్ఞాన కేంద్రం మాజీ కార్యదర్శి సిద్ధయ్య

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

స్మార్ట్ మీటర్ల వ్యవస్థతో వినియోగదారులకు ముప్పు పొంచి ఉందని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం మాజీ కార్యదర్శి వై.సిద్ధయ్య హెచ్చరించారు. శనివారం సాయంత్రం నగరంలోని రాజీవ్ నగర్ క్వాలిటీ రెసిడెన్సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎ.లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిద్ధయ్య, మంగమ్మ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎవి. పుల్లారావు మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలు, సర్చార్జీలు పేరుతో ఇప్పటికే ప్రజలపై అదనపు భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం, ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో మరింత దోపిడీకి పాల్పడాలని చూస్తోందని ఆరోపించారు. ఆదానీ కంపెనీకి లాభం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ తీరును ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దామా శ్రీనివాసులు, కంచర్ల సుబ్బారావు, ఎనికపాటి సుబ్బారావు, గుళ్ల సుబ్బయ్య, శ్రీహరి రావు, వెంకటేశ్వర రావు, బ్రహ్మారెడ్డి, కిరణ్ కుమార్, సోమశేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ రావు, కోటేశ్వరరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే.. కూటమి ప్రభుత్వానికీ అదే గతి

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. ఎంఇఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేంద్రవదన్ మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయులు లేనిదే సమాజం లేదని, అలాంటి ఉపాధ్యాయుల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని హితవు పలికారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్.మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పిస్తామని, మెరుగైన పిఆర్సి ఇస్తామని హామీ ఇచ్చిన విద్యాశాఖ మంత్రి లోకేష్ కనీసం ఉపాధ్యాయ సంఘ నేతలకు అపాయింట్మెంట్ ఇచ్చేందుకు కూడా ఆసక్తి చూపటం లేదని విమర్శించారు. మంత్రి, ఐఎఎస్లపై ఆధారపడి, ఉద్యోగ ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. హెచ్ఎం అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై.వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కె అబ్దుల్ హై, బి.వెంగళరెడ్డి, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి.వి.సుబ్బారావు మాట్లాడుతూ ఎంఇఒ-1 పోస్టుల భర్తీకి తీసుకున్న జీవోను ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. జడ్పి, గవర్నమెంట్ మేనేజ్మెంట్లలో సంయుక్త సీనియారిటీ ప్రాతిపదికన నియామకాలు చేపట్టలని నాయకులు డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు టిసిహెచ్. సుబ్బారావు, ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల సుబ్బారావు తమ సంఘాల తరపున ధర్నాకు మద్దతు ప్రకటించారు. ధర్నాలో ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకులు డి.శ్రీనివాసులు (ఎపిటిఎఫ్ -257), బి.వెంకట్రావు(ఎపిటిఎఫ్ 1938), చల్లా శ్రీనివాసులు, ఎన్.రవి, ఎన్.చిన్నస్వామి, వి.మాధవరావు, డి.జయరావు, సనాఉల్లా, జనార్దనరెడ్డి (ఎపిటిఎఫ్-257), కె.శ్రీనివాసరావు, పరిటాల సుబ్బారావు, అట్లూరి అమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల : వెలిగండ్ల పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కొడవటిగంటి బాబుకు దద్దాల నారాయణ యాదవ్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాబుకు కాలు ఆపరేషన్ చేయాల్సి ఉండగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని కనిగిరి నియోజకవర్గం వైయస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సాయం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పొల్ల సుబ్రహ్మణ్యం, కుప్పనబోయిన వెంకటరామయ్య, ఎలికా నారాయణ, అయ్యన్నకోట వెంకట రంగయ్య, కత్తెర వెంకటేశ్వర రెడ్డి, గజ్జల నాగిరెడ్డి, వాకమళ్ళ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గంటల వ్యవధిలోనే.. కిడ్నాప్ కథ సుఖాంతం..

బాలుడిని తల్లికి అప్పగించిన రేపల్లె పోలీసులు

ప్రజాశక్తి- రేపల్లె

రేపల్లె పట్టణ పోలీస్స్టేషన్ పరిధిలో నాలుగు సంవత్సరాల బాలుడి కిడ్నాప్ కేసును గంటల వ్యవధిలోనే పోలీసులు ఛేదించారు. కిడ్నాప్కు గురైన బాలుడిని సురక్షితంగా తల్లి చెంతకు చేర్చారు. కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను రేపల్లె పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. ముమ్మలనేని చరణ్ రేపల్లె పట్టణంలోని మూడో వార్డులో నివాసం ఉంటున్నాడు. రేపల్లె పట్టణంలో ఉప్పల శ్రీలక్ష్మి(28)కి ప్రసాద్తో ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి నాలుగు సంవత్సరాల వయసు గల కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చి గత కొంతకాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. వీరి కుమారుడు భాను సిద్ధార్థ స్థానికంగా ఉన్న భాష్యం స్కూల్లో ఎల్కెజి చదువుకుంటూ తల్లి వద్ద ఉంటున్నాడు. భర్త నుండి వేరుగా ఉంటున్న శ్రీలక్ష్మిని తనతో ఉండవలసిందిగా ముద్దాయి చరణ్ పలుమార్లు వేధించాడు. ఆమె దానికి నిరాకరించడంతో శుక్రవారం సాయంత్రం స్కూల్ నుండి వస్తున్న ఆమె కుమారుడిని బలవంతంగా ఆటోలో నుండి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లాడు. శ్రీలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు కిడ్నాప్ కేసును నమోదు చేసి, జిల్లా ఎస్పీ తుషార్డూడికి సమాచారాన్ని తెలియజేశారు. నాలుగు సంవత్సరాల బాలుడి కిడ్నాప్ ఘటనని సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి తక్షణమే రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు, వేమూరు సిఐ అంజనేయులు, రేపల్లె ఎస్సై రాజశేఖర్, కొల్లూరు ఎస్సై అమర్వర్ధన్, వేమూరు ఎస్సై శ్రీనివాసరావు, కానిస్టేబుల్ వీరంజనేయులు, పురం చంద్రరావు, బుజ్జి బాబు, హోంగార్డ్ నాగరాజు సారధ్యంలో నాలుగు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. నాలుగు ప్రత్యేక బందాలతో సాంకేతిక బందాన్ని అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు దర్యాప్తును పరిశీలిస్తూ వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చారు. బాపట్ల జిల్లా ఐటీ కోర్ బందం ఎస్సై నాయబ్ రసూల్ వారి సిబ్బంది ఇచ్చిన సమాచారం ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాలు పరిశీలించారు. నిందితుడు విజయవాడ వైపు వెళ్లినట్లు గుర్తించి, విజయవాడ వైపు నుండి హైదరాబాదు వైపు నిందితుడు వెళ్ళటం, తిరిగి విజయవాడకు రావటం వంటి కదలికలను పరిశీలిస్తూ విజయవాడ ఆర్టీసీ బస్టాండ్లో బాలుడిని కిడ్నాప్ చేసి నిందితుడిని అరెస్టు చేసి, కిడ్నాప్కు గురికాబడిన బాలుడిని రక్షించారు. కిడ్నాప్ కేసును గంటల వ్యవధిలోనే ఛేదించి బాలుడిని క్షేమంగా తల్లి చెంతకు చేర్చిన రేపల్లె డిఎస్పి సారధ్యంలోని ప్రత్యేక బందాలను జిల్లా ఎస్పీ తుషార్డూడి అభినందించారు.

ప్రమాదకరంగా పిల్లిపల్లి ఘాట్ రోడ్డు

రహదారిపై రాళ్లగుట్టలు, కోసుకుపోయిన మార్జిన్లు - నిర్వహణలో ఆర్అండ్బి అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి- సీఎస్పురం రూరల్

మండలంలోని పిల్లిపల్లి ఘాట్ రోడ్డు ప్రమాదభరితంగా ఉంది. డిజిపేట కోనపల్లి ఆర్అండ్బి రోడ్లో పిల్లిపల్లి వద్ద నుంచి తొంగూడు వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర ఈ ఘాట్ రోడ్డు ఉంది. ఈ ఘాట్ రోడ్డులో అనేక చోట్ల కొండ చరియలు విరిగిపడి రోడ్డుపై రాళ్ళ గుట్టలుగా ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా మార్జిన్లు కోసుకుపోయి పెద్దపెద్ద గోతులు ఏర్పడి ఉన్నాయి. మలుపుల వద్ద పలుచోట్ల తారు లేచిపోయి రోడ్డుపై గోతులు ఏర్పడి ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఏ మాత్రం ఆదమరచినా ప్రమాదం జరిగే అవకాశం ఉందంటూ వాహనదారులు ఆందళన వ్యక్తం చేస్తున్నారు. బేస్తవారిపేట, కంభం, కొమరోలు, గిద్దలూరు తదితర గ్రామాలకు వెళ్లే వారికి ఈ రోడ్డు దగ్గర దారిగా ఉంటుంది. దీంతో అనేకమంది వాహనదారులు ఈ రోడ్డు నుంచి వెళ్తుంటారు. ఈ రోడ్డు నిర్వహణను ఆర్అండ్బి అధికారులు పట్టించుకోవడం లేదంటూ వాహనదారులు, ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న రాళ్లగుట్టలు తొలగించి, కోసుకుపోయి ఉన్న రోడ్డు మార్జిన్లకు మట్టిని తోలించి ఇబ్బందులు తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డుపై పడిన రాళ్లు

అధ్వానంగా రోడ్డు మార్జిన్

Before The Hon'ble Family Judge : Nellore

F.C.O.P.No. 458 / 2024

A.A.V.S.L. Prasanna Kumar - Petitioner
V/s
Anusha Gogulapalli - Respondent

Notice

To,
Anusha Gogulapalli,
W/o Prasanna Kumar,
D/o G.N.Prasad Rao,
7 LLOYD SANDERSON DR,
Brompton, L6YOHI. Canada.
Permanent address is C/o G.N.Prasad Rao,
Retd VRO, Temple Street,
Pamuru V & M -523108,
Prakasam District. Andhra Pradesh.

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే26-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.ఎల్.నారాయణ రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మోహనరావు

క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - అద్దంకి

ఆర్‌టిఐ చట్టం 2005 రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం యువతను చైతన్యం చేసే ఉద్దేశంతో వివిధ స్థాయిల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించింది. దీనిలో భాగంగా ఒంగోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా ఎన్‌ఆర్‌సి ఒంగోలు స్థాయిలోని వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, వకృత్వం, డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీని తట్టుకొని వకృత్వం, క్విజ్ పోటీల్లో ఆకాశ తిరుపతమ్మ, లెనిన్ బృందానికి ప్రథమ బహుమతి లభించిందని కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి మోహనరావు తెలిపారు. మూడు పోటీల్లో విజేతలుగా నిలవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణి కొనియాడారు. విజేతలకు ఈనెల 6న గుంటూరు ప్రభుత్వ కళాశాలలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలోని కొల్లా వీర వసంతరావు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, విద్యార్థులకు పుస్తకాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు హెచ్‌ఎం రాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. దాతలు విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. సైన్సు ఉపాధ్యాయుడు రామమోహనరావు మాట్లాడుతూ తన మిత్రుడు తన స్వచ్ఛంద సేవ సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తరపున పిల్లలను ప్రోత్సహించుటకు ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు గేరా యాకోబు తమ సంస్థ కార్యక్రమాలు వివరించారు. డాక్టర్ దార్ల బుజ్జిబాబు పుస్తక పఠనం వల్ల మేధాశక్తి పెరుగుతుందని అన్నారు. సెల్ ఫోను, టివి, లాప్టాప్, ట్యాబుల జోలికి వెళ్లకుండా పుస్తక పఠనం ద్వారా ఎక్కువ జ్ఞానాన్ని పొంది ఉన్నతంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో చంద్రం, రామకృష్ణారెడ్డి, చల్లా శ్రీనివాసరావు, సరస్వతి, రజిని, శ్రీదేవి, అంకమ్మరావు పాల్గొన్నారు.

శక్తి యాప్ గోడ ప్రతుల ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహిళలకు రక్షణ కవచం 'శక్తి యాప్'

ప్రజాశక్తి - బాపట్ల

మహిళలకు రక్షణ కవచంగా శక్తి యాప్ పనిచేస్తుందని సిఐ రాంబాబు అన్నారు. యాప్‌ను ప్రతి మహిళా వినియోగించుకోవాలని కోరారు. ఎస్పీ సూచనల మేరకు డిఎస్పి ఆధ్వర్యంలో స్థానిక చైతన్య కళాశాల విద్యార్థులకు శక్తి యాప్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ గోడప్రతులను ఆవిష్కరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై యువతులు అవగాహనతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రావతి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలి

- 5న విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసనలు
- విస్తృతంగా కరపత్ర ప్రచారం
- చీరాలలో రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - చీరాల

విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు ప్రజలపై ఆర్థిక భారం పెంచుతున్నాయని అన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో అన్యాయంగా వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అదానీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారమే రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల బిగింపు జరుగుతోందని ఆరోపించారు. సింగిల్ ఫేస్ మీటర్‌కు రూ.9వేలు, త్రీ ఫేస్ మీటర్‌కు రూ.18వేలు ఖర్చు 93 నెలల పాటు వసూలు చేయాలన్న డిస్కం ప్రతిపాదనను ఖండించారు. 2023-24లో ఇంధన సర్దుబాటు పేరుతో ఈపాటికే ప్రజలపై రూ.9,412 కోట్లు భారం వేసిందని అన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో యూనిట్‌కు 40 పైసలు చొప్పున అదనంగా రూ.6,543 కోట్లు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యుత్ టు డౌన్ పేరుతో రూ.450 కోట్లు తగ్గించామని ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. స్మార్ట్ మీటర్లు కేవలం భౌతికంగా ఖర్చుతో కూడిన పరికరాలే కాకుండా వ్యక్తిగత గృహ విద్యుత్ వినియోగాన్ని సుదూరంగా నియంత్రించే సాంకేతిక వ్యవస్థగా రూపొందించినట్లు తెలిపారు. ప్రజల వ్యక్తిగత సమాచారానికి బద్రత ఉండదని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేసి అడ్డుకోవాల్సి ఉందని అన్నారు. సమావేశానికి బలహీన వర్గాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గోసాల ఆశీర్వధం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బత్తుల సామ్యేలు, సిపిఐ నాయకులు మేడ వెంకట్రావు, చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు, చుండూరు వాసు, ఎరుకుల హక్కుల పోరాట సంఘం నాయకులు మోహన్ కుమార్ ధర్మ, సిపిఐ కార్యదర్శి సిహెచ్ ప్రకాష్, బాసి పైడయ్య, సిఐటియు నాయకులు బి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం చీరాల కార్యదర్శి ఎన్ బాబురావు

రేపల్లె : స్మార్ట్ మీటర్లు రద్దు చేసి, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈనెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద నిర్వహించే ఆందోళనలో ప్రజలు పాల్గొనాలని కోరుతూ శనివారం కరపత్ర ప్రచారం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె రమేష, కె ఆశీర్వాదం, ఐద్వా నాయకురాలు వి ధనమ్మ పాల్గొన్నారు.

అద్దంకి : ప్రమాదకర విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ఈనెల 5న జరిగే నిరసనలో ప్రజలు పాల్గొనాలని సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. బస్టాండు పరిసర ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి ఆదం, ఎస్‌కె కరీం, మస్తాన్, మీరావాలి, వెంకట్రావు పాల్గొన్నారు.

కొల్లూరు : స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని తోకలవానిపాలెం, చిలుమూరు, అనంతవరం గ్రామాల్లో సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్ మాట్లాడారు. ఈనెల 5న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగే నిరసనలో ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోనిగల సుబ్బారావు, రవి, శ్రీను, భాస్కర్, వసంతరావు, సుజాత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రేపల్లె కార్యదర్శి మణిలాల్

కొల్లూరులో కరపత్రాలు పంచుతున్న టి కృష్ణమోహన్

17, 18 తేదీల్లో జిఎంపిఎస్ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 17, 18తేదీల్లో ఒంగోలులో ఎపి గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర 7వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి తెలిపారు. మండలంలోని మామిళ్ళపల్లిలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పెంపకం దారులతో మాట్లాడారు. మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా పెంపకం దార్లు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చిస్తున్నట్లు తెలిపారు. వృత్తి దారుల సంక్షేమం కోసం సమగ్ర కార్యాచరణ రూప కల్పన చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి అనుబంధంగా గొర్రెల పెంపకం ప్రధానమైన జీవనా ధారంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో 2.21కోట్ల గొర్రెలు, మేకల సంపద ఉందన్నారు. ఐదు వేలకుపైగా పెంపకం దారుల సంఘాలు ఉన్నాయని అన్నారు. 4 లక్షల కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గ్రామీణ స్థాయిలో సొసైటీలు, జిల్లా స్థాయిలో యూనియన్లు, రాష్ట్రంలో ఫెడరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ వీటికి తగిన నిధులు కేటాయించలేదని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా తగినంత దృష్టి పెట్టలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. తోట తిరుపతరావు, పూస పాటి వెంకట్రావు, బుర్రి ఆంజనేయులు, చిమటా సైదులు, పెద్ద సింగరయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కాలారు పెద్దబ్బాయి

వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాల పనులు కొనసాగించాల్సిన బాధ్యత ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గంట అంజిబాబు అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన వైద్య కళాశాల పనులు తిరిగి ప్రారంభించి పూర్తి స్థాయిలో నిర్మించి బాపట్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సూర్యలంక ప్రాంతానికి అత్యధికంగా తెలంగాణ నుండి పర్యాటకులు వస్తున్న నేపథ్యంలో పర్యాటకులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గుంటూరు, హైదరాబాదు, విజయవాడ నగరాల ప్రజలు వారాంతరంలో సూర్యలంక ప్రాంతంలో ఆహ్లాదంగా గడపాలని కోరుకుంటున్నారని అన్నారు. వారికి ఇక్కడ ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా అభివృద్ధి మాత్రం జరిగిన దాఖలాలు లేవని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కొత్త కమిటీలు ఏర్పాటు చేసి రాహుల్ గాంధీ, షర్మిల నాయకత్వంలో నియోజకవర్గాల వారీగా పర్యటించి సమస్యలపై పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వంతో వ్యవహరిస్తూ కాంగ్రెస్ పనిచేస్తుంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుల, మతాల విద్వేషాలు రెచ్చగొడుతూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు దేవరాజు, సీలం సాగర్, బక్కా రోశయ్య, రవి, సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత అంజిబాబు

డ్రోన్ తయారీ శిక్షణలో వివరిస్తున్న అద్యాపకులు

ముగిసిన డ్రోన్ తయారీ శిక్షణ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజిలో బిటెక్ విద్యార్థులకు గత 6 రోజులుగా నిర్వహిస్తున్న ఎఐతో డ్రోన్ డెవలప్‌మెంట్ వర్క్ షాపు శనివారంతో ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఆర్టిన్ స్మార్ట్, హైదరాబాద్ ఇపిఐటి రీసెర్చ్ ల్యాబ్స్ సంయుక్తంగా ఇసిఇ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. డ్రోన్ తయారి, వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు ఇసిఇ హెచ్ఒడి డాక్టర్ డి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు స్వతహాగా కోడింగ్ ద్వారా డ్రోన్స్ ఫ్లై చేసినట్లు తెలిపారు. వి వరుణ్, ఎల్ సూర్యప్రకాష్, కె ప్రశాంత్, ఎస్‌కె రఫి, డి విలి యమ్స్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్క్‌షాపుకు పి శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు కో ఆర్డినేటర్‌లుగా, జి కోటేశ్వరరావు, ఎన్ శ్యామల, టి శివలీల, జాన్ వర కుమార్ కో కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

మందుబాబులకు జరిమానా

ప్రజాశక్తి - అద్దంకి

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో శనివారం హాజరుపర్చారు. ఒకరికి రూ.5 వేలు, మరొకరికి రూ.3వేలు చొప్పున ఎజెఎఫ్‌సిఎం న్యాయమూర్తి, బి అఖిల జరిమాన విధించినట్లు సిఐ ఎ సుబ్బరాజు తెలిపారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - మెదరమెట్ల

కోరిసపాడు మండల సర్వసభ్య సమావేశం ఆదివారం జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారం

- ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి

- ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తున్నదని, అదానీ సంస్థకు లాభాలు కలిగించడమే లక్ష్యంగా స్మార్ట్ మీటర్ల అమలుకు అనుమతులు ఇస్తున్నదని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు ఆరోపించారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల అమలుతో వినియోగదారులపై ట్రూఅప్ ఛార్జీలు, రీఛార్జ్ ఒత్తిడులు, యాదచ్ఛికంగా విద్యుత్ కోతలు లాంటి అనేక సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు అందరూ కలిసి రావాల్సిన తరుణం వచ్చినట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 5న ఒంగోలు విద్యుత్ భవనం వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారం, కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచేందుకు ఐక్యవేదిక ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నగర కార్యదర్శి టి. మహేష్, ఐఎఫ్‌టియు నాయకులు ఆర్. మోహన్, ఎఐఎఫ్‌టియు నాయకులు ఎం.ఎస్. సాయి, రైతు కూలీ సంఘం నాయకులు లలిత కుమారి, ఎఫ్‌టియు నాయకుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐక్య వేదిక నాయకులు

ఒకే వ్యక్తికి రెండు ఓట్లు చట్టరీత్యా నేరం

ఆర్‌డిఒ లక్ష్మి ప్రసన్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం ఎన్నికల సంఘం 1950 సెక్షన్ 31 ప్రకారం చట్టరీత్యా నేరమని, ఒక సంవత్సరం జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధిస్తారని ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మి ప్రసన్న తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆర్‌డిఒ కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెలా నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు, ఒంగోలు నియోజకవర్గంలో రెండేసి ఓట్లు కలిగిన వారు వెంటనే ఒక ఓటును రద్దు చేసుకోవాలని కోరారు. ఓటరు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటును కలిగి ఉండాలన్నారు. రెండో ఓటును వెంటనే రద్దు చేసుకోకపోతే కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నేరం గా పరిగణించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓట్లు నమోదు చేసుకోవాలన్నారు. వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గం లో ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా రెండేసి ఓట్లు కలిగిన ఓటర్లు దాదాపుగా 30 నుంచి 35 వేల మంది ఉన్నారని, వీటితో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు ఒక్క ఓటు మాత్రమే కలిగి ఉండాలని సూచించారు. ఒంగోలు నగరం లో చనిపోయిన వారి ఓట్లు తొలిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు స్వరూప్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్‌కె.రసూల్, బిజెపి నాయకుడు గుర్రం సత్యం, తహశీల్దారు కార్యాలయ డిటి కష్ణ మోహన్, ఎపిపి సుధాకర్, టిపిఒ బాబూరావు, రాంభూపాల్ రెడ్డి, పద్మజ నాయుడు, శేషుబాబు, ఒంగోలు డిటి సలోమి, సాయి, దాసు, మంజు, దేవరాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ లక్ష్మి ప్రసన్న

'అన్నదాత సుఖీభవ' విజయవంతం

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలం వీరాయపాలెంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతమైంది. టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత మంత్రులు డాక్టర్ గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులు, నాయకులు, మమేకమై భారీగా ఖర్చుపెట్టి ఫ్లెక్సీలు, జెండాలు భోజన వసతులు, కార్యకర్తల కోసం వేదికను ఏర్పాటు చేశారు. చివరి నిమిషంలో ముఖ్యమంత్రి పర్యటనలో స్వల్ప మార్పు చేశారు. కార్యకర్తలతో సమావేశాన్ని రద్దు చేశారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడలేని విధంగా రైతులను మంచాలపై కూర్చొని ఎండలోనే సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎండకు భయపడకూడదన్నారు. ఎండే మనల్ని చూసి భయపడాలని అందరికీ ఆత్మవిశ్వాసం కల్పించారు. రైతులు ఎప్పుడు ఎండలో, వర్షంలో కష్టపడతారని అంత కష్టపడినప్పటికీ కొన్ని సందర్భాలలో తగినంత ఆదాయం లేక నష్టపోతుంటారన్నారు. దర్శి మండలం బొట్లపాలెంనకు చెందిన రైతు పుచ్చా అచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులు గత 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నప్పటికీ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు. యంత్రాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు రైతులతో ముఖాముఖిలో భాగంగా 11:30 గంటలకు సిఎం వేదిక వద్దకు వచ్చారు. 12 :15 గంటల వరకూ ఎండలోనే ప్రధానమంత్రి లైవ్ కార్యక్రమాన్ని స్క్రీన్ ద్వారా వీక్షించారు. తొలుత హెలిపాడ్ వద్ద ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా మంత్రులు జిల్లా కలెక్టర్, ఎస్‌పి, దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు సిఎం చంద్రబాబుకు వెంకటేశ్వరస్వామి ప్రతిమ అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ కుమార్, రాష్ట్ర అగ్రిటెక్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నారపుశెట్టి పాపారావు బాచిన చెంచుగరటయ్య, వల్లా శ్రీనివాసరావు, ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీను, పిడతల నెమలయ్య, మోడీ ఆంజనేయులు, తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ ఎన్? పిచ్చయ్య పాల్గొన్నారు.

సిఎంకు స్వాగతం పలుకుతున్న గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కడియాల వెంకటేశ్వరరావు

సిఎంకు స్వాగతం పలుకుతున్న ఎఎంసి చైర్మన్ నాగమణి దంపతులు

మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఎకెయు ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌గా ప్రొఫెసర్ స్వరూప రాణి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం (ఎకెయు) ఎడ్యుకేషన్ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఒఎస్) చైర్ పర్సన్‌గా ప్రొఫెసర్ తెనాలి స్వరూప రాణి నియమితులయ్యారు. స్వరూపరాణి ప్రస్తుతం గుంటూరులోని సెయింట్ జోసెఫ్ మహిళా బిఇడి -ఎంఎడ్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా సేవ లందిస్తున్నారు. గతంలో ఆమె ఉమ్మడి నాగార్జున విశ్వవిద్యాలయం డీన్‌గా, బోర్డ్ చైర్మన్‌గా పది సంవత్సరాలకు పైగా పని చేశారు. ప్రస్తుతం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డీన్‌గా ఉన్నారు. దేశ వ్యాప్తంగా అనేక జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని, పలు సిలబస్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 30 మందికి పైగా పరిశోధకులకు పిహెచ్‌డి గైడ్‌గా సేవలందించారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ విద్యను ప్రోత్సహించేందుకు ఆమె నియామకం కీలకంగా మారనుంది. ఆమె నియామకాన్ని పలువురు ప్రముఖులు హర్షిస్తూ అభినందనలు తెలిపారు

కుట్టు శిక్షణా కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు నగరం లోని అన్నవరప్పాడు లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ కేంద్రంలో వసతులు, శిక్షణకు వినియోగిస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. కుట్టు శిక్షణ కేంద్రంలో 57 మందికి గాను 25 మంది హాజరు కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అందరూ హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని శిక్షకురాలిని ఆదేశించారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్

హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఎస్ఎఫ్ఐ నాయకుల ఆగ్రహం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్లో సిబ్బంది నిర్లక్ష్యంపట్ల ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ సిబ్బంది పర్యవేక్షణ లోపం కారణంగా జరిగిన బాలిక జుట్టు కత్తిరింపు సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, సహాయ కార్యదర్శి జి.దేవరాజులు డిమాండ్ చేశారు. శనివారం వారు స్థానిక హాస్టల్‌ను సందర్శించి బాలికను, బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాలికల వసతి గృహంలో ఓ బాలిక జుట్టును గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి కత్తిరించారు. స్టడీ అవర్స్ లేచిన విద్యార్థిని జుట్టు కత్తిరించినట్లు తెలుసుకుని విలపించింది. దీంతో తోటి విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. బాలిక బంధువులు హాస్టల్‌కు వచ్చి విచారించారు. ఈ సందర్భంగా బంధువులు మాట్లాడుతూ స్థానిక హాస్టల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి మేరుగ నాగార్జున హాస్టల్‌ను సందర్శించి బాధితురాలితో మాట్లాడి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. హాస్టల్ సొంత భవనం మంజూరై నెలలు గడుస్తున్నా కట్టలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈయన వెంట జడ్పిటిసి వేమ శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ రాజ్యలక్ష్మి ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చెక్కు అందజేస్తున్న మంత్రి పార్థసారథి, సత్యప్రసాద్, ఎంపి



చెక్కు అందజేస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - రేపల్లె

దేశంలో అత్యధిక మందికి ఉపాధి అవకాశాలు కల్పించేది వ్యవసాయ రంగమని జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు రూ.2,342 కోట్ల లబ్ధి చేకూరుతుందని అన్నారు. నియోజకవర్గంలో 28వేల మందికి రూ.15 కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రూ.13,500 ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1637 కోట్లు తమ ప్రభుత్వం రైతులకు చెల్లించిందని గుర్తుచేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధాన్యం కొనుగోలు నగదు 24 గంటల్లో రైతు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న సీఎం చంద్రబాబు కృషిని అభినందించారు. ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమది మంచి ప్రభుత్వమని అన్నారు. కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవతో రైతుల్లో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ రామలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన నాయకులు భాస్కరరావు, ధర్మ తేజ, వేమూరి అజయ్ పాల్గొన్నారు.

పర్చూరు : రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ నిధుల పంపిణీ సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 37,861 మంది రైతుల ఖాతాల్లో రూ.26..19 కోట్లు జమ చేస్తున్నట్లు చెప్పారు. రైతుల కష్టానికి ఎంత చేసిన తక్కువే అవుతుందని అన్నారు. గత ఐదేళ్లుగా రైతులకు సాగునీరు అందించే కాలువల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో నీరందక రైతులు ఇబ్బందులకు గురైనట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వెంటనే స్పందించి సాగర్ కాలువలు, కొమ్మమూరు కాలువల మరమ్మత్తులు చేపట్టిందని చెప్పారు. సాగునీటి కాలవల సమస్య ఎక్కడైనా ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ఇప్పటి వరకు 4వేల మంది రైతుల వద్ద బర్లీ పొగాకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు చెప్పారు. వెల్లంపల్లి, పొదిలి పొగాకు కొనుగోలు కేంద్రాలను రైతుల కోసం ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న, ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లావణ్య, నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, శాస్త్రవేత్త మృదుల, పర్చూరు, మార్టూరు ఎడిఎలు సిబిపి ప్రవీణ, సుదర్శనరాజు, ఎఒ భాస్కరరావు, తాహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఒ వి.ప్రద్యుమ్న కుమార్, టిడిపి నాయకులు షేక్ సంశుద్దీన్, ఎ శ్రీనివాసరావు, ఎఎంసి డైరెక్టర్లు పాల్గొన్నారు.

యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో శనివారం నగదు జమ చేశారు. ఒక్కో రైతుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.5వేలు, కేంద్ర ప్రభుత్వం నుండి రూ.2వేలు కలిపి రూ.7వేలు జమ చేశారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా మండలంలోని 4227 రైతు కుటుంబాలకు మొదటి విడత పెట్టుబడి సహాయం కింద రూ.2.9 కోట్ల జమ చేసినట్లు ఎఒ కుమారి తెలిపారు.

బాపట్ల : నియోజకవర్గంలో 18,385 మంది రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన ద్వారా రూ12.39కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో అన్నదాత సుఖీభవ తొలి విడత కార్యక్రమం శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎడిఎ ధనరాజు, ఎఒ శారద, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ, తాతా జయప్రకాష్ నారాయణ, గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం అధ్యక్షుడు, ఎఎంసి వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటి కిషోర్ బాబు, కోమలి సొసైటీ చైర్మన్ ఉయ్యూరు వెంకటేశ్వరరావు, అప్పికట్ల సొసైటీ చైర్మన్ ఆచంట విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అద్దంకి : రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎఎంసి ఉపాధ్యక్షులు ధర్మవరపు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అన్నదాత సుఖీభవ పథకం విడుదల సందర్భంగా ఆయనతోపాటు ఎఎంసి మాజీ చైర్మన్ నాగినేని రామకృష్ణ మాట్లాడారు. ఎడిఎ బి ఎఫ్రాయం మాట్లాడుతూ నియోజకవర్గంలో 40288 మంది రైతులకు రూ.27.62 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు శ్రీ చరణ్, ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, కౌన్సిలర్లు కంపా రజినీ, మాగులూరి తిరుపతమ్మ, షేక్ జహీరా, ఎఎంసి డైరెక్టర్ చింతా వెంకటేశ్వరరెడ్డి, కొరిశపాడు, జె పంగులూరు, బల్లికురవ ఎఒలు రామ్మోహనరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెం : సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. మండలంలోని పాపాయిపాలెంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలో 7368 రైతులకు రూ.4.59కోట్లు జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఆర్డిఓ కె చంద్రశేఖర్ నాయుడు, ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు, తహశీల్దారు గోపికృష్ణ, ఎపిఎం కె అంజిబాబు, ఎఒ ఎం సరిత, పంచాయతీ కార్యదర్శి పరణం పూర్ణ కుమారి, టిడిపి నాయకులు పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, పోలకం చంద్రశేఖర్, కీర్తి పూర్ణచంద్రరావు, బుర్ల వెంకట శివప్రసాద్, నాసిక వీరభద్రయ్య, జంగిలి రామారావు, జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్ పాల్గొన్నారు.

కొల్లూరు : అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాన్ని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు శనివారం ప్రారంభించారు. స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 27,965 మందికి రూ.18.95 కోట్లు జమచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కె నరసింహారావు, ఎఎంసి చైర్మన్ గట్టిపాటి పూర్ణ కుమారి, ప్రత్యేక అధికారి కె దేవరాజ్, ఎఒ వి నరేంద్రబాబు, కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెంలో మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య



మెగా చెక్కు విడుదల చేస్తున్న బాపట్ల ఎంఎల్ఎ నరేంద్రవర్మ

వేదికపై వేమూరు ఎంఎల్ఎ ఆనందబాబు

కేంద్ర మంత్రిని కలిసిన ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

కేంద్ర మంత్రి పెమ్మసానితో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

ప్రజాశక్తి - పర్చూరు

కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రితో ఎంఎల్ఎ చర్చించారు. గుంటూరు నుంచి ఎన్‌జి పాడు వయా పర్చూరు, ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డు 83 కిలోమీటర్లు జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ రహదారి అభివృద్ధి కోసం కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశానని మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు ఛానల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపారని కొనియాడారు. పర్చూరు వరకు గుంటూరు ఛానల్ పొడగింపు పనులు చేపట్టేలా చొరవ చూపాలని కోరారు. గుంటూరు ఛానల్ పొడిగింపు పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ మించాల సాంబశివరావు

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో విద్యుత్ సమస్యలు సమిష్టిగా కృషి చేసి పరిష్కరిద్దామని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు అన్నారు. తన ఛాంబర్‌లో కౌన్సిలర్లు, మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు మొగిలు దీపిక, యానాదిరావు, గోలి జగదీష్ కుమార్, సురగాని లక్ష్మి, మల్లెల లలిత రాజశేఖర్, గోలి స్వాతి, షేక్ రియాజ్, అప్పల శ్రీనివాసరెడ్డి, ఈసర్ల అశోక్ కుమార్, విజయ్ భాస్కరరెడ్డి, శరత్, సల్లూరి సత్యానందం, గొట్టిపాటి ఎబినెజర్, కమీషనర్ సయద్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం, ఎఈ గీతశ్రీ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వర్కర్లు, ఎలక్ట్రికల్ శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్నేహభావాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి - బాపట్ల

బాల్యం నుండే విద్యార్థుల్లో స్నేహభావాన్ని పెంపొందించాలని భాష్యం విద్యా సంస్థల గుంటూరు జోనల్ అధికారి హృదయ రాజు అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక భాష్యం విద్యా సంస్థలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్నేహితుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలకు స్నేహం, సామాజిక నైపుణ్యం ప్రాముఖ్యత తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమం దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఐజి కృష్ణారెడ్డి, ఇంచార్జ్ స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి - కారంచేడు

బాలుడిని అప్పగిస్తున్న ఎస్ఐ ఖాదర్ బాషా

మండలంలోని కుంకలమర్రుకు చెందిన నాలుగేళ్ల బాలుడు తప్పిపోవడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కొద్ది గంటల్లోనే బాలుని ఆచూకీ కనిపెట్టి తల్లి, దండ్రులకు వద్దకు పోలీసులు చేర్చారు. గ్రామం నుండి చింతా యశ్వంత్ కార్తికేయ అనే నాలుగేళ్ల బాలుడు శనివారం ఉదయం నుంచి కనిపించలేదు. దీంతో బాలుని అమ్మమ్మ పొత్తూరి కాంతమ్మ, బంధువులు గ్రామంలో వెతుకుతున్నారు. గ్రామంలో మరియమ్మ అనే మహిళ బాలుడు చీరాల పల్లె వెలుగు బస్సు ఎకుతున్నట్లు గమనించినట్లు బాలుని తల్లిదండ్రులు, బంధువులకు సమాచారం ఇచ్చింది. దీంతో బాలుని తల్లిదండ్రులు కారంచేడు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐకి సమాచారం ఇచ్చారు. వెంటనే ఎస్సై ఖాదర్ భాష తన సిబ్బందిని 3టీములుగా ఏర్పాటు చేసి వారి బంధువులతో పాటు కలిసి, చీరాల, పర్చూరు, కారంచేడు ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభించారు. అలాగే సోషల్ మీడియా, చుట్టు ప్రక్కలున్న పోలీసు స్టేషన్లకు బాలుడి ఫోటో పంపించారు. వెతుకుతున్న క్రమంలో బాలుడు పర్చూరులో ఉన్నట్లు పర్చూరు పోలీసులు చెప్పినట్లు ఎస్సై ఖాదర్ భాషా తెలిపారు. దీంతో బాలుడిని క్షేమం గా తీసుకొచ్చి బాలుని తల్లి, దండ్రులకు అప్పగించారు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు ధన్యవా దాలు తెలిపారు. తప్పిపోయిన బాలుడిని గంటల వ్యవధిలో వెతికి తల్లిదండ్రులకు అప్పగించడం పట్ల ఎస్పీ తుషార్ డూడి కారంచేడు పోలీసులను అభినందించారు.

మాట్లాడుతున్న సూపర్వైజర్ హిమబిందు

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - కారంచేడు

విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యం కోసం ఎటువంటి ఆహారం తీసుకోవాలో శనివారం అవగాహన కల్పించారు. స్థానిక వైఎస్ఒ ఉన్నత పాఠశాల్లో కిషోరీ వికాసం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు మాట్లాడారు. 11 నుంచి 18 ఏళ్ల బాల, బాలికలను శక్తి గ్రూపులుగా చేసి ఎడ్యుకేషన్ తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సామ్రాజ్యం పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధకశక్తి పెరుగుదల

ప్రజాశక్తి - సంతమాగులూరు

బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాకుండా తల్లికి కూడా శరీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జి ప్రమీల తెలిపారు. మండలంలోని మామిళ్ళపల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈనెల 1నుండి 7వరకు అన్ని అంగన్‌వాడి సెంటర్లలో వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌కె మంజు, కార్యకర్తలు అనురాధ, మరియమ్మ, శ్రీదేవి, ఆదెమ్మ, జయ కుమారి, ప్రమీల, రమణ పాల్గొన్నారు.

అమృతలూరు : తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలనే అందించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎ లక్ష్మీదేవి సూచించారు. కిశోర వికాసం, యువశక్తి గ్రూపులు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలకు చేయకూడదని చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నాంచారమ్మ, కుమారి పాల్గొన్నారు. మండలంలోని మోదుకూరు పరిధిలోని గోవాడలో సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అమృతలూరు సిడిపిఓ ఎ లక్ష్మీదేవి

చుండూరు : మండలంలోని నడిగడ్డపాలెంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

రేపల్లె : గర్భిణీలు, బాలింతలకు తల్లి పాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎం సుచిత్ర మాట్లాడారు. తల్లి పాలు బిడ్డకు సంజీవని లా పని చేస్తాయని అన్నారు. తల్లి పాలలో అన్ని పోషకాలు అందుతాయని అన్నారు. తల్లి పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తి పెంచుతాయని అన్నారు. అనంతరం శ్రీమంతాలు చేశారు. కార్యక్రమంలో పటేల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం సుశీల, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ఎఎన్ఎం దీప్తి, ఎంఎస్‌కె నందిని, అంగన్‌వాడీ కార్యకర్త కనకదుర్గ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : కిషోర బాలికలు బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, బాలురు మద్య పానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు పొందాలని సూపర్వైజర్ సంపూర్ణ సూచించారు. స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

వేటపాలెం : బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు పట్టించాలని, ఆ పాలలోవ్యాధి నిరోధక శక్తి ఉంటుందని సిడిపిఓ టి రూన్సీ తెలిపారు. పట్ట బద్రుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎయిమ్స్ ఫర్ సేవలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పిహెచ్‌సి డాక్టర్ స్వాతి కిరణ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలని అన్నారు. పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు మాట్లాడారు. 16మంది బాలింతలకు బేబీ కిట్స్ అందజేశారు. ఐదుగురికి సీమంతాలు చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జ పుష్పవల్లి, శేషమ్మ, కార్యదర్శి బట్ట మోహనరావు, పత్తి అనంతలక్ష్మి, నాగాంజనేయులు, శరత్ బాబు, వాసవి పాల్గొన్నారు.

కారంచేడు : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలి నిర్వహించారు. ర్యాలీలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు, అంగన్వాడీ పాల్గొన్నారు.

డాక్టర్ రిచర్డ్స్‌సన్ సాల్మన్ మృతి

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ రిచర్డ్స్ సన్ సాల్మన్

సాల్మన్ ఆసుపత్రి వైద్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రిచర్డ్స్ సన్ సాల్మన్ (78) శనివారం రాత్రి మృతి చెందారు. చీరాల ప్రాంతంలో పేద ప్రజలకు వైద్యం చేసి తన తండ్రి సాల్మన్ బాటలో పేదల వైద్యుడిగా పేరుపొందారు. ప్రస్తుతం ఉన్న సాల్మన్ సెంటర్ పంచాయతీకి భవనం కూడా ఆయనే ఇచ్చారు. పంచాయతీ పేరు కూడా డాక్టర్ సాల్మన్ పేరుతో కొనసాగుతున్నది. వృద్ధాప్యం వలన ఆయన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

ఫ్యాక్టరీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మేదరమెట్ల

మేదరమెట్ల నుండి గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్‌కు ఉద్యోగులను ఎక్కించుకుని సతి గ్రానైట్ ఫ్యాక్టరీ బస్సు వేగంగా వెళుతూ తిమ్మనపాలెం నుండి మేదరమెట్ల వస్తున్న కవల సాంబశివరావు (45) ను ఢీకొట్టడంతో అతను అక్కడక్కడే మృతి చెందారు. మృతుడు అనమనమూరు మాజీ సర్పంచి కొడుకుగా గుర్తించారు. మృతునికి భార్య ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మహమ్మద్ రఫీ పరిశీలించారు. కేసు నమోదు చేసి తర్యాప్తు చేస్తున్నారు. పోస్టార్టం నిమిత్తం మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తనిఖీలు చేస్తున్న నగరం ఎక్సైజ్ అధికారులు

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సిఐ మార్పూరి శ్రీరామ్ ప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని వివిధ షాపుల్లో శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్వార్టర్, హాఫ్, ఫుల్ బాటిల్ ఏదైనా దానిపై ఉన్న ఎంఆర్‌పికే విక్రయించాలని చెప్పారు. ఎంఆర్‌పి రూ.99 ఉంటే రూ.1 తిరిగి ఇవ్వాలని రూ100 తీసుకోవాలని చెప్పారు. సమస్యలు ఉంటే 14405కుగాని, నగరం ఎక్సైజ్ సిఐకి 94904 55599కు సమాచారం ఇవ్వాలని కోరారు.

రహదారి వెంట చెత్త తొలగిస్తున్న కార్మికులు

చెత్త తొలగింపుకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల, పొన్నూరు ప్రధాన రహదారికి ఇరువైపులా పట్టణ, గ్రామ శివారులో ప్రజలు ఇళ్లనుండి వచ్చే వ్యర్థాలు తెచ్చి పడేయడంతో పరిశుభ్రంగా ఉన్న రోడ్డు దుర్గంధం వెదజల్లుతుందని డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. రోడ్డుకు ఇరువైపుల వ్యర్థాలు కార్మికులతో శుభ్రం చేయించారు. పట్టణంలోని మూలపాలెం, కెబి పాలెం పంచాయతీలో ఉంది. వెదుళ్ళపల్లి పంచాయతీ సిబ్బందితో చెత్త తొలగించాల్సి వస్తుందన్నారు. కెబి పాలెం, మూలపాలెంతో పాటు కొంతభాగం మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుందన్నారు. ప్రతిరోజూ వెదుళ్ళపల్లి పంచాయతీ పారిశుధ్య సిబ్బంది వాహనాలతో రహదారికి ఇరువైపుల పారిశుధ్య నిర్వహణ చేయాలంటే ఆర్థిక భారం దృష్ట్యా మునిసిపల్ అధికారులు, ఆయా పంచాయతీల కార్యదర్శులతో చర్చించి హద్దులు నిర్ణయించి బాపట్ల, పొన్నూరు మార్గంలో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో చిన్నారికి పెన్షన్

ప్రజాశక్తి - కారంచేడు

పెన్షన్ అందజేస్తున్న భాస్కర్

తల సేమియా వ్యాధితో గత మూడు నెలలుగా హైదరాబాదులో చికిత్స పొందుతున్న ఆడిపూడికి చెందిన ప్రత్తిపాటి చైత్రకు రూ.10వేల మంజూరు చేశారు. చికిత్స నుండి గ్రామానికి రాలేని స్థితిలో ఉన్న పావతల్లిదండ్రుల అభ్యర్థనతో పంచాయితీ కార్యదర్శి లింగిశెట్టి కృష్ణ, ఎంపిడిఒ కె నేతాజీ ప్రత్యేక చొరవ చూపి గత మూడు నెలల పింఛను సొమ్ము రూ.30వేలు ఆదిపూడి సచివాలయ సిబ్బంది భాస్కర్‌ను హైదరాబాద్ పంపి పాపకు అందజేశారు. దీంతో పాప కుటుంబ సభ్యులు ఎంపిడిఒ నేతాజీ, ఆదిపూడి పంచాయతీ కార్యదర్శి లింగిశెట్టి కృష్ణ ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సీఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంకు చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసమైన ఖర్చులను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సుతో సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రు.1,24,024 విలువైన చెక్కులను ఆయన శనివారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, అనగాని ఏడుకొండలు, దీపాల శివప్రసాద్, గోపాల్ పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - వేటపాలెం

సత్ప్రవర్తన కలిగి తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలని చీరాల రూరల్ సిఐ పి శేషగిరిరావు రౌడీషీటర్లకు సూచించారు. స్థానిక సారస్వత నికేతనం గ్రందాలయంకు రౌడీ షీటర్లను పిలిపించి శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. లైబ్రరీ చరిత్ర, పుస్తకాలు, లైబ్రరీలో మహాత్మా గాంధీ వదిలి వెళ్లిన చేతి కర్రను చూపించారు. రౌడీ షీటర్స్ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని జీవితాన్ని మలుచుకోవాలని చెప్పారు. ప్రవర్తనకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ పి జనార్దనరావు పాల్గొన్నారు.

కనగాల కాలువలో గుర్రపు డెక్క తొలగించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

భట్టిప్రోలు నుండి గూడవల్లి, గంగోలు వరకు విస్తరించి ఉన్న కనగాల అవ్వుయెంట్ మురుగు కాలువలో గుర్రపు డెక్క తక్షణమే తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దేపల్లి, కనగాల డ్రైన్ కాలువ గుర్రపు డెక్కతో నిండి మురుగు నీరు పోక గతంలో వేలాది ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం మురుగు నీరు కాలువ అభివృద్ధి చేయలేదని గుర్తు చేశారు. నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కనీసం టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుర్రపు డెక్క తొలగించి రైతుల ఇబ్బందులు తొలగిస్తారని ఎదురు చూసిన రైతులకు నిరాశ మిగిలిందని అన్నారు. గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలకు నీరు బయటికి పోక పంటలు నష్టపోయారని అన్నారు. ఈనెల 5న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ చేస్తున్న నిరసనలో ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి కృష్ణమోహన్, సిపిఎం కార్యదర్శి జి సుధాకర్, మురుగుడు సత్యనారాయణ, రామస్వామి, గోళ్ళ నాగరాజు, దీపాల సత్యనారాయణ, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

అకడమిక్ ఫోరంతో వినూత్న విద్యావిధానం

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని డిఇఒ ఎస్ పురుషోత్తం అన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల పురోభివృద్ధి అంశంపై అకాడమిక్ ఫోరం జిల్లా స్థాయి సమావేశం స్థానిక జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, మండల అకాడమిక్ ఫోరంలు ఏర్పాటు చేసి పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి జరుగుతుందని అన్నారు. జిల్లా ఫోరం ఏడు సబ్జెక్టులకు 28 మంది ఉపాధ్యాయులు, నలుగురు ప్రాథమిక పాఠశాలల విషయ నిపుణులతో అకాడమిక్ ఫోరం కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఎస్ఎ అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సున్నితమైన విద్యాబోధన జరగాలని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల, చీరాల డివిజన్ల ఉప విద్యాశాఖ అధికారులు సురేష్ బాబు, గంగాధర్, డిసిఇబి కార్యదర్శి డి ప్రసాదరావు, బాపట్ల ఎంఈఓ నిరంజన్, జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్, భట్టిప్రోలు, యద్దనపూడి ఎంఇఒలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈఓ పురుషోత్తం

ప్రకటనలు అద్భుతం..పని అధ్వానం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి కూటమి ప్రభుత్వ ప్రకటనలు అద్భుతంగా ఉంటుందని, పని మాత్రం అధ్వానంగా ఉంటుందని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలెపోగు రాంబాబు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లబర్లీ పొగాకు కొనుగోలులో రైతులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. పొగాకు రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు గత వైసిపి ప్రభుత్వం రూ.116 కోట్లకు కొనుగోళ్లకు కేటాయించిందని అన్నారు. సమావేశంలో అధ్యక్షుడు చల్లా రామయ్య, వైసిపి మండల అధ్యక్షుడు మరుప్రోలు కొండలరెడ్డి, జోగి రాజా, శాయన మురళి, తన్నీరు అంకమ్మరావు, పిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అశోక్‌బాబుకు వైసిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైసిపి ఇన్చార్జ్ అశోక్ బాబును ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు టిజెఆర్ సుధాకర్, వైసిపి జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ శాసన సభ్యులు పేర్ని నాని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న వైసిపి వేమూరు ఇన్‌చార్జి అశోక్ బాబుపై దాడి అమానుషం అన్నారు. రైతు సమస్యలు ప్రశ్నించడం నేరమా? అని అన్నారు. సిఎం చంద్రబాబు ప్రభుత్వం అంటేనే ప్రజాస్వామ్యం లేని రౌడీలు, పోలీసుల రాజ్యమని ఆరోపించారు.

ఫర్నీచర్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వ్యాపార, వాణిజ్యంలో ఒంగోలు నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. స్థానిక పద్మ టవర్స్ పక్కన రాయల్ ఓక్ ఫర్నీచర్ షోరూమ్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అమెరికా, ఇటాలియన్, మలేషియా వంటి అంతర్జాతీయ ఫర్నీచర్ ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఫ్రాంచైజీ యజమాని నాని వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాయల్ ఓక్ ఇన్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ తమ సంస్థ దేశంలోని మెట్రో నగరాలు, పట్టణ ప్రాంతాలలో 200 స్టోర్స్‌ను కలిగి ఉందన్నారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 39వ స్టోర్, ఒంగోలులో ప్రారంభించిన ఈ స్టోర్ రాష్ట్రంలో 19వ అని తెలిపారు. ఫ్రాంచైజీ యజమాని నాని మాట్లాడుతూ స్టోర్‌లో సోఫాలు రూ.22,000 నుంచిన కాట్స్, రూ.14.000 నుంచి మ్యాట్రెసెస్ రూ.10000 ధరల నుంచి అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఓక్ మేనేజింగ్ డైరక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం, ఫ్రాంచైజ్ హెడ్ కిరణ్ చబారియా, విఎం, ఎన్ఎస్ఒ హెడ్ తమ్మయ్య కొటేరా, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాల హెడ్ కెపి వినోద్, ఫ్రాంచైజీ యజమానులు నాని, మోనికా తదితరులు పాల్గొన్నారు.

రాయల్ ఓక్ ఫర్నిచర్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

సినిమా సెట్టింగ్‌లా అన్నదాత సుఖీభవ సభ

వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి విమర్శ

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

అన్నదాత సుఖీభవ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన కార్యక్రమం సినిమా సెట్టింగ్‌ను తలపించేదే, తప్ప రైతుల కష్టాలు తీర్చేదిగా లేదని వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,మాజీ మంత్రి మేరుగ నాగార్జున, వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డితో కలిసి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలు పేరుతో ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతుల కష్టాలు తీర్చేదిగా ఉందా? లేక రాజకీయ ప్రచారానికి వేదికగా మారిందా? అనిప్రశ్నించారు. ఆర్‌బికెల ద్వారా తమ ప్రభుత్వం గతంలో 58 లక్షల మందికి రైతు భరోసా అందించినట్లు తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేవలం 46 లక్షల మందికి ఇస్తున్నారని విమర్శించారు. మిగిలిన 12 లక్షల మంది ఏమయ్యారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రతి రైతుకు రూ.26 వేలు అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం,రూ 7 వేలు ఇచ్చినట్లు తెలిపారు. దశల వారీగా రూ.20 వేలు ఇస్తామని పేర్కొనడం మాట మార్చినట్లే కదా మార్చినట్టే కదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరలు లేక మిర్చి, పొగాకు రైతులు ఆందోళన చెందుతుంటే సూపర్‌సిక్స్ పథకాలంటూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం సిగ్గుగా లేదా అని ఆయన్న ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మిర్చి కింటాకు రూ.28 వేలకు అమ్ముడు పోయినట్లు తెలిపారు. ఇప్పుడు కేవలం రూ.6 వేలు కూడా పలకడం లేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పొగాకు ధర క్వింటా రూ 36 వేలు పలికినట్లు తెలిపారు. ప్రస్తుతం రూ. 20 వేలకు మించి కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. దీపం పథకం లేదు, గ్యాస్ సిలిండర్ లేదు, అన్నీ సినిమాల సెట్టింగులే!" అని ఎద్దేవా చేశారు. దర్శి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, దర్శిలో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు పత్రికల ప్రకటనలకే పరిమితమయ్యాని మండిపడ్డారు. రైతు ముప్పరాజు శ్రీనివాసులు నివాసంపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. దాడులకు పాల్పడటం ఆటవిక చర్యగా తప్పు పట్టారు. దర్శిలో టిడిపి నాయకులు మట్టి మొదలు రేషన్ బియ్యం, మద్యం మాఫియాలతో దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పుడు తాజాగా చేపల చెరువుల నుంచి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మేరుగ నాగార్జున, వైసిపి నగర అధ్యక్షుడు కఠారి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి

ఉపాధ్యాయుల పోరుబాట

బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను విముక్తి కల్పించాలని, బోధన వ్యవస్థకు ఆటంకం కలిగించే యాప్‌లను రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని నాయకులుహెచ్చరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో నుంచే ఎంఇఒ -1 పోస్టుల భర్తీకి తీసుకున్న జీవోను ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. జడ్‌పి, గవర్నమెంట్ మేనేజ్మెంట్లలో సంయుక్త సీనియారిటీ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని, ఏకికత సర్వీస్ నిబంధనలు అమలు చేయాలని, సిఎస్‌సి వేధింపు చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తుంది.

అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో ప్రారంభించారు. గతంలో కన్నా భిన్నంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.రైతులకు సంబంధించిన ఈ కార్యక్రమాన్ని గ్రామ పొలాల్లోనే కుర్చీలు లేకుండా మంచాలు వేసి నిర్వహించారు.సిఎమ్, మంత్రులు, అధికారులు సదరు మంచాలలో కూర్చుని రైతులతో భేటీ అయ్యారు.ఈసందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తుందని తెలిపారు.సంక్షేమం, అభివద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచామని, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని, ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కొక్కరికీ రూ.7,000 వంతున జమ చేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రం ప్రభుత్వం పొగాకు రైతులను ఆదుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నా రైతులు తమ పొగాకును అమ్ముకోవడంలో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. గత ఏడాది కొంత ఆశాజనకమైన కొనుగోళ్లతో పొగాకు సాగు చేసిన రైతాంగం ఈ ఏడాది దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వర్జీనియా పొగాకు సాగుకు మంచి పేరు ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ ఏడాది రైతులు మొక్క నాటినప్పటి నుంచి ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రెండు మూడు దఫాలుగా సాగు చేయాల్సి వచ్చింది. దీనివల్ల రైతుకు అదనంగా మొక్కలను తెచ్చుకోవడం నాటడం సేద్యం చేయడంతో అదనపు భారం పడింది. ప్రతి రైతు సరాసరిన ఎకరాకు లక్షన్నర రూపాయల వరకూ ఖర్చు చేశారు. అయితే పంట నాణ్యత తగ్గి లోగ్రేడ్ పొగాకు అధికంగాఇ ఉత్తత్తి అయ్యింది. పొగాకు అధిక ఉత్పత్తి, నాణ్యత లేదన్న సాకుతో వ్యాపారులు కొనుగోళ్లను తగ్గించారు. ఈ నేపథ్యంలో నల్లబర్లీ పొగాకుకి ఇచ్చిన ప్రాధాన్యత వర్జీనియా పొగాకుకు కూడా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. నోబిడ్ పేరుతో 50 శాతం పైగా చెక్కుల్ని కంపెనీలు వెనక్కి పంపుతున్నారని, ప్రభుత్వం వర్జీనియా ను కూడా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లు మందగొడిగా సాగుతున్నాయి. ప్రస్తుతం రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోళ్లు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పి4 కార్యక్రమ అమలులో తల మునకలవుతున్నారు. బంగారు కుటుంబాల గుర్తింపు వారిని దత్తత తీసుకునే మార్గదర్శిల ఎంపికల్లో ఉన్నారు. వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలని కోరుతున్నారు. అధికారులు కూడా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు.10 శాతంగా ఉన్న అత్యధిక ధనవంతులు అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేదలను అట్టడుగు స్థాయి నుంచి పైకి తీసుకు రావాలనే లక్ష్యంతో వారిని మార్గదర్శకులుగా రమ్మని పిలుపునిస్తున్నారు. జిల్లాల్లోని నియోజకవర్గానికి సుమారు 10 వేలు బంగారు కుటుంబాలు చొప్పున పేదలను గ్రామ సభల ద్వారా ఎంపిక చేస్తున్నారు. బంగారు కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే వారికి ఏ రంగంపై ఆసక్తి ఉంటే ఆ రంగంలో శిక్షణ ఇప్పించి వారికి జీవనోపాధి కల్పించే అవకాశం కల్పించనున్నారు. ఒక మార్గదర్శి 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఒక సంస్థ అయితే తమకు దగ్గరలో ఏ గ్రామం ఉంటుందో,సదరు సంస్థ ఏ గ్రామం పై ఆధారపడి ఉంటుందో, ఆ సంస్థ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని సూచిస్తున్నారు.

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఉత్తమ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని (గురుపూజోత్సవం) పురస్కరించుకొని 2025 ఉత్తమ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఇఒ ఎ.కిరణ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఆఫ్‌లైన్ విధానంలో ఆగస్టు 1 నుంచి 8 వరకూ దరఖాస్తులు సీకరించన్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆగస్టు 2 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు పేర్కొన్నారు.జిల్లా పరిషత్, మున్సిపల్, మండల పరిషత్, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ గురు కులాలు, కేజీబీవీలు, డైట్ కాలేజీలు, ఏపీ గురుకులాల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లీప్ యాప్‌లో నమోదైన డేటా, ఉపాధ్యాయుల పనితీరు ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆగస్టు 11న కేటగిరీ వారీగా ముగ్గురు చొప్పున ఎంపిక చేసి ఆగస్టు 12న జాబితాను డిఇఒకు పంపాలన్నారు. జిల్లా స్థాయిలో ఆగస్టు 14న తుది ఎంపిక, ఆగస్టు 16న విద్యాశాఖ డైరెక్టరేట్ కు పంపించనున్నట్లు చెప్పారు ఆగస్టు 21 నుంచి 23 వరకూ రాష్ట్రస్థాయి ఎంపిక పూర్తయిన తరువాత ఆగస్టు 25న తుది జాబితా విడుదల చేస్తారన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులకు సెప్టెంబరు 5న రూ.20 వేల నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు ప్రకాశం జిల్లాలో 30 మంది ఎస్‌జిటిలకు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు, 10 మంది హెడ్ మాస్టర్లకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు స్వయంగా దరఖాస్తు చేయకపోయినా, ఐదుగురు టీచర్లు సిఫార్సు చేస్తే కూడా ఎంపికకు అవకాశం ఉంటుందన్నారు.